ప్రతిపక్షం

www.prathipaksham.in



క్రికెట్ లో ఇక 'టెస్ట్- ట్వంటీ' మ్యాచులు 8

శనివారం 18.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 208 పేజీలు:8 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu

'కొండా' దంపతులపై

సీఎం ఫైర్

కేబినెట్ నుంచి సురేఖ బర్తరఫ్?

నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి



- ఇప్పటికే గవర్నర్ కార్యాలయానికి సమాచారం?
- హైకమాండ్ నుంచీ లభించిన అనుమతి
- కొండా సురేఖ ఇంట్ల వద్ద సెక్యూరిటీ తొలగింపు
- అనేక ఆరోపణల మధ్య చిక్కులలో కొండా సురేఖ
- మేడారం జాతర పనులతో వివాదం మొదలు
- ఈ పనులను ఆర్ అండ్ బీకి అప్పగించిన సర్కారు
- మంత్రికి రిపోర్టు చేయవద్దని దేవాదాయ శాఖకు ఆదేశం

ప్రతిపక్షం ప్రతినిధి, వరంగల్

అక్టోబరు 17: మంత్రి పదవి నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం లాంఛనాలు పూర్తి చేస్తోందని సమాచారం. దీనికి సంబంధించిన ముందస్తు సంకేతాలు కనిపిస్తున్నాయి. దేవాదాయ శాఖ అధికారులెవరూ కొండా సురేఖకు రిపోర్టు చేయవద్దని, ఆమె అధీనంలో ఉన్న ఫైల్స్ అన్నీ స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఇచ్చారు. అదే సమయంలో మంత్రులకు ప్రొటోకాల్ ప్రకారం ఇచ్చే భద్రతను కూడా సురేఖ నుంచి తొలగించారు. వరంగల్ తో పాటు హైదరాబాద్ లో కూడా కొండా సురేఖ ఇళ్ల వద్ద భద్రతను తొలగించారు. మంత్రివర్గం నుంచి ఆమెను తప్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ కార్యాలయానికి సమాచారం పంపించారని తెలుస్తోంది. సురేఖ వ్యవహారం హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లి ఆమెను మంత్రి వర్గం నుంచి తప్పించేందుకు అనుమతి తీసుకున్నారని తెలిసింది. ఇప్పటికే ఆమె విషయంలో ఎన్నో ఆరోపణలు, ఫిర్యాదులు హైకమాండ్ వద్ద ఉన్నాయి. పార్టీ నేతలతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు కూడా ఫిర్యాదు చేశారంటున్నారు.

కొండా సురేఖకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం షాక్

తరచూ వివాదంలో ఇరుక్కుంటున్న కొండా సురేఖకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. మేడారం జాతర అభివృద్ధి పనులను దేవాదాయ శాఖ నుంచి తప్పించింది. వాటిని ఆర్ అండ్ బీ శాఖకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. మేడారం జాతర పనులలో ఇక దేవాదాయ శాఖకు సంబంధం లేదు. ఇక రోడ్లు, భవనాల శాఖ పర్యవేక్షణలోనే మేడారం పనులు జరగనున్నాయి. అంతా ఇక ఆర్ అండ్ బీ మాత్రమే చూసుకోవాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు. మేడారంలో జరిగే సమ్మక్క, సారలమ్మ

..:: మిగతా 2లో



మావోయిస్టు నేత ఆశన్న సరెండర్



208 మంది అనుచరులు కూడా.. ఇందులో కీలక నేతలు


1999లో రాజకీయ, పోలీసు అధికారుల హత్యలతో ఆశన్నకి సంబంధం ఉందని సమాచారం. తెలంగాణలోని ములుగు జిల్లా పోలోనిపల్లి గ్రామంలో అశన్న మధ్యతరగతి వెలమ కుటుంబంలో జన్మించారు. పాలిటెక్నిక్‌చదివి,1991లో 'పీపుల్స్ వార్ గ్రూప్' లో చేరారు. పదేండ్లలోనే అతడిపై వరంగల్ జిల్లాలో దాదాపుగా 48 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. కాగా, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసులు, సీఆర్పీఎఫ్ సంయుక్తంగా చేపట్టిన నక్సల్ నిర్మూలన చర్యలు ఫలితమివ్వడం ప్రారంభించాయని భద్రతా వర్గాలు చెబుతున్నాయి. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం, జీవనోపాధి అవకాశాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఆకస్మిక పరిణామాలతో, దశాబ్దాలుగా రెడ్ కారిడార్ ప్రాంతంలో కొనసాగుతున్న మావోయిస్టు ఉద్యమం మరింతగా బలహీనపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

- ఛత్తీస్‌గఢ్ సీఎం సమక్షంలో లొంగుబాటు
- సర్కారుకు తమ తమ ఆయుధాల అప్పగింత
- మావోయిస్టు పార్టీకి ఇది కోలుకోలేని దెబ్బ
- ఇప్పటికే 60 మందితో 'మల్లోజుల' లొంగుబాటు
- రూపేశ్ సరెండర్ తో దండకారణ్యంలో కలవరం
- ఇది నక్సల్ వ్యతిరేక పోరాటంలో పెద్ద విజయం
- ఈ పరిణామం దేశంలో శాంతికి దోహదం చేస్తుంది
- లొంగిపోయినవారికి పునరావాసం, జీవనోపాధి
- 'ఎక్స్'లో అభిప్రాయం వెల్లడించిన అమిత్ షా

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, కరీంనగర్ బ్యూరో

జగదల్ పూర్ (ఛత్తీస్ గఢ్), అక్టోబర్ 17 : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టు ఉద్యమానికి మరో పెద్ద దెబ్బ తగిలింది. రెండు రోజుల క్రితం మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ తోపాటు 60 మంది మావోలు లొంగిపోయిన వెను వెంటనే మావోయిస్టు పార్టీకి మరో షాక్ తగిలింది. భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు. కేంద్ర కమిటీ సభ్యుడు అశన్న సహా 208 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా 'ఎక్స్'లో పోస్టు చేశారు. అమిత్ షా వెల్లడించిన వివరాల ప్రకారం, గత రెండు రోజులలో 268 మంది మావోయిస్టులు తమ ఆయుధాలు వదిలి లొంగిపోయారు. ఇది నక్సల్ వ్యతిరేక పోరాటంలో పెద్ద విజమని, ఈ పరిణామం దేశంలో శాంతి సమృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. కేంద్ర కమిటీ సభ్యుడు రూపేశ్ అలియాస్ ఆశన్న అలియాస్ తక్కళ్లపల్లి వాసుదేవరావు కూడా దండకారణ్యం

..:: మిగతా 2లో



సరిహద్దులలో భారత్ డర్టీ గేమ్స్ ఆడుతోంది

భారతదేశంపై పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి నోరు పారేసుకున్నారు. సరిహద్దులలో భారత్ డర్టీ గేమ్స్ ఆడుతోందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు

7



పరుగులు పెట్టిన దేశీయ మార్కెట్లు

పండుగ సీజన్‌కు స్వాగతం పలుకుతూ దేశీయ స్టాక్ మార్కెట్లు సరికొత్త శిఖరాలను అధిరోహించాయి. వరుసగా మూడో రోజు శుక్రవారం కూడా సూచీలు లాభాల బాటలో పయనించి, 52 వారాల గరిష్ఠ స్థాయిలను నమోదు చేశాయి.


7



డిజిటల్ అరెస్టులపై సుప్రీం సీరియస్

డిజిటల్ అరెస్టుల నేరాలు రోజురోజుకూ పెరిగిపోతుండటంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వానికి, సీబీఐకి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

7



లంచం తీసుకుంటూ దొరికిన డీఐజీ

ఎనిమిది లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఓ డీఐజీతో పాటు ఓ ప్రయివేట్ వ్యక్తిని సీబీఐ అరెస్టు చేసింది. అరెస్టయిన ఐపీఎస్ అధికారి 2009 బ్యాచ్ కు చెందినవారు.

7



నేడే 'తెలంగాణ బంద్'

- సకల జనులు పాల్గొనాలి .. నిరసన ఢిల్లీ వరకూ వినిపించాలి
- బందుకు సకల పార్టీలు మద్దతు తెలిపాయి
- బీసీ శ్రేణులకు ఆర్ కృష్ణయ్య, జాజుల పిలుపు
- ప్రజలు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని వినతి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, అక్టోబర్ 17: బీసీ రిజర్వేషన్ల న్యాయమైన వాటా కోసం బీసీ జేఏసీ శనివారం తలపెట్టిన రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య, జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణలను కల్పించడానికి, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రిజర్వేషన్లను రక్షించుకోవడానికి బంద్ పిలుపునిచ్చామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ, మావోయిస్టు పార్టీల తోపాటు సామాజిక ఉద్యమ శక్తులైన ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ సంఘాలతో పాటు అఖిలపక్ష విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయని చెప్పారు. మొదటిసారిగా బీసీ బందుకు మద్దతుగా లెఫ్టిస్టులు, రైటిస్టులు, లౌకిక శక్తులు సామాజిక శక్తులు మద్దతు ఇవ్వడం చాలా సంతోషకరమని అన్నారు. బీసీ శ్రేణులు అన్ని రాజకీయ పార్టీలను సామాజిక ఉద్యమ ప్రగతిశీల శక్తులను సమన్వయం చేసుకొని శాంతియుతంగా బందులో క్రియాశీల పాత్ర పోషించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు వ్యాపార, పారిశ్రామిక, సంస్థలను మూసి వేయించాలన్నారు. అటు పెట్రోల్ బంకుల నుండి సినిమా టాకీస్ ల వరకు, బార్ షాపుల నుండి బీరు షాపుల వరకు బందులో భాగస్వామ్యం

..:: మిగతా 2లో



బడులలో 'విద్య' మెరుగుపడాలి

- విద్యార్థులకు వసతులు కల్పించాలి
- బ్రేక్ ఫాస్ట్, లంచ్ అందేలా చూడాలి
- వచ్చే విద్యా సంవత్సరం నుంచే అమలు
- ఇందుకు తగిన ప్రణాళికలు రూపొందించండి
- ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 17: రాష్ట్రంలో మెరుగైన విద్య అందించడమే లక్ష్యంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పాలు, బ్రేక్‌ఫాస్ట్, లంచ్ అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 2026 విద్యా సంవత్సరం జూన్ నుంచి అమలు జరిగే విధంగా ఈ కార్యాచరణ

..:: మిగతా 2లో

కేబినెట్ భేటీలో మాట్లాడింది సున్నా

- ప్రజలకు మేలు జరిగిందేమీ లేదు
- దీపావళి కానుక ఇస్తరేమోనని ఆశించినం
- గంటలు చర్చించి మొండిచేయి చూపిండ్రు
- భేటీ అంతా మంత్రుల పంచాయితే నడిచింది
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 17: కేబినెట్ మీటింగులో ప్రజలకు సంబంధించిన అంశాల గురించి, ప్రజల సమస్యల గురించి మాట్లాడుతారని అనుకుంటే మొండిచేయి చూపారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శించారు. దసరాకు ఏం

..:: మిగతా 2లో



వినియోగదారులకు మెరుగైన సేవలు అందాలి

- 'తెలంగాణ రైజింగ్' లో విద్యుత్ శాఖదే కీలక పాత్ర
- పెరుగుతున్నడిమాండ్ కు అనుగుణంగా చర్యలు
- ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం
- ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల పనితీరుపై సీమీక్ష

ప్రతిపక్షం ప్రతినిధి, ఖమ్మం

అక్టోబర్ 17: 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అందిన ప్రతి సలహాను నోట్ చేసుకున్నామన్నారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్టడీ చేసి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న పారిశ్రామిక అవసరాల దృష్ట్యా రెండు 400 కేవీ సబ్ స్టేషన్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామన్నారు. ప్రతి యంగ్ ఇండియా స్కూల్ ఒక గ్రామాన్ని

..:: మిగతా 2లో